



# బాబోయ్! ఇప్పుడెలా...?

రఘువీర్

*ప్రతి గొప్ప అదృష్టం వెనుకా వొక నేరం దాగివుంటుంది*

*-జెఫ్రీథామ్సన్-1836*

**"ఒక్క ముద్దు నా గుండెలో ఇంత తుఫాను రేపుతుందనుకోలేదు."**

"నువ్వు శృంగారసముద్రానివని తెలిసే ముద్దుల వుప్పెన రేపాను. ఇద్దరం ఏ తీరాన్ని తాకుతామో! ఈ ప్రేమవరద ఎక్కడితో తగ్గుతుందో!"

"ముందు తలుపేసి రాకపోతే వరద సరాసరి బెడ్‌రూంలోకి వస్తుంది, మా ఆయన రూపంలో. వెళ్లు! డోర్ బోల్ట్ పెట్టి కాలింగ్ బెల్ స్విచ్ ఆఫ్ చేయి. ఇక ఎవరూ మనని డిస్టర్బ్ చేయలేరు" అంది ప్రభావతి మత్తుగా.

ఆ వొక్క క్షణం కూడా ఆమెను వదలలేక వెళ్లి డోర్ లాక్ చేసి, సరాసరి ఆమెను కౌగిలించుకొని బెడ్ మీదికి వంచాడు రవి.

"పెదాలను వంచదార డబ్బాలో దాస్తావా రోజూ?" అడిగాడు ఆమెను ముద్దాడుతూ.

"కొరుక్కుతినేస్తావా?" గుసగుసగా అందామె.

అతడేం మాట్లాడలేదు. ఆమె మెడ కింద తలపెట్టి భారంగా శ్వాస తీయసాగాడు.

ఒళ్లంతా కొలిమిలో పెట్టినట్టు ఆవసోపాలు పడసాగింది ఆమె. హస్కీగా మూలుగుతూ వైల్డ్‌గా అతన్ని రక్కేస్తూ అతడి భుజంమీద కండను కొరికి వదిలింది.

ఆ గది ఉష్ణోగ్రత అమాంతం పెరిగిపోయింది. సహారా ఎడారిలో ఇసుకతుఫాను రేగినంత ప్రభంజనం... తమకం... కామం...

గదిలో వార్డ్‌రోబ్ పైన అమర్చిన ఆటోఫోకస్ వీడియో కెమెర్ నిశ్శబ్దంగా వాళ్ల ఉద్వేగాలను తనలో ఇముడ్చుకుంటోంది.

000

ప్రభావతి చెబుతున్నది విన్నకొద్దీ రవి మొహంలో రంగులు మారసాగాయి. వెక్కివెక్కి ఏడుస్తూ అతని గుండె మీద వాలిపోయింది ఆమె. "ప్లీజ్! రవీ, కాపాడు! నన్ను కాపాడు! ఇదంతా బయటికి తెలిస్తే నేను ఆత్మహత్య చేసుకోవాలి. అంతే!"

కొద్దిగా వణికాడు రవి.

తనను మనసా వాచా ప్రేమించిన ఆడది అలా కదిలిపోతూ ఏడవడం అతడి ఇగోను దెబ్బతీసింది.

"ఎప్పుడొచ్చింది కాసెట్?" అడిగాడు రవి.

"నిన్న కొరియర్‌లో. తీరా ప్లే చేసి చూస్తే ..." ఏడుపుతో మళ్లీ కదిలిపోయింది.

"ఎంతడిగారు?"

"లక్ష ఇవ్వాలట. అదీ వాళ్లు చెప్పిన బ్యాంక్ అకౌంట్‌కు జమపడేలా వెయ్యాలట" నలిగిపోయిన చీటీని ఇచ్చింది అతడికి.

"పోనీ! పోతే పోనీ! నేను ఇస్తాను. నువ్వు పిచ్చిపనులేం చేయకు. సరేనా?" అనునయంగా ఆమె చెంప నిమురుతూ చెప్పాడు.

భోరుమంటూ అతని గుండె మీద వాలిపోయింది ప్రభావతి.

అతనికి అర్థం కానిదొక్కటే. అంత క్లోజ్డ్ డోర్ రూంలో తన శృంగారకేళిని ఎలా చిత్రీకరించారు? ఎవరు చిత్రీకరించారు? అవన్నీ తర్వాత. ముందీ విషయం బయటపడి ఆ పిల్ల ఆత్మహత్య చేసుకుని తనని జైల్లోకి తోసి ఆపై పరువూ, బిజినెస్ అంతాపోయి... ఇక ఆలోచించలేకపోయాడు రవి. 'ఛా! ఛా! అనవసరంగా ఆమెతో కలిశానేమో!' అనిపించింది అతనికి.

అక్రమసంబంధాలెప్పుడూ థ్రిల్లింగ్‌గా మొదలవుతాయి. కిల్లింగ్‌తో ముగుస్తాయి. ఆ సంగతి అతడు వూహించనిది!

000

మహంతి ఆ రోజే మారుతి కొన్నాడు. తాను అమితంగా ప్రేమించే భార్య ప్రభావతికి ప్రెజెంట్ చేశాడు దాన్ని. "నీ ప్రేమ వల్లే నాకీ విజయాలన్నీ! బిజినెస్ సూపర్‌సక్సెస్‌గా వుంది. ఈ ఏడాది నువ్వు దయదలిస్తే లఖ్నోలో మరో యూనిట్ పెడతాను. మీ చెల్లెలు దానికి ఎం.డీ. ఒప్పిస్తావా?" అడిగాడు మహంతి.

"వలచివచ్చిన అదృష్టాన్ని కాదనుకునే రకం కాదది. నేనే మానేజ్ చేస్తాను" అంది అతడి బుగ్గపై చిటికేస్తూ ప్రభావతి.

"నువ్వు భార్యవు కాదు, నా అదృష్టదేవతవు!" అన్నాడతడు.

మురిపంగా నవ్వుకుంది.

000

"ఆడదాని శరీరం వీణ లాటిది. మనసెరిగిన మగాడే విద్వాంసుడు. నీ చేతిలో ఆ కళ వుంది." ఖరీదైన ఆ రెస్టారెంట్‌లో తన లలితమైన పాదాన్ని అతడి పాదంమీద తాటిస్తూ చెప్పిందామె. తన చేతిని అతని చేతిమీద వేసి మత్తుగా చూసింది.

అతడు అప్పటికే వేడెక్కిపోయాడు. ఆడదాని స్పర్శనూ, లాలననూ అంత దగ్గరినుంచి అదే తొలిసారి అతడు చూడటం. తనని పొగుడుతూ తన అవసరం తనకెంతగా వుందో చెబుతూ, ఒంటికి ఒంటిని తాకిస్తూ ఆమె చేస్తున్న విన్యాసాలు ఆ ఇరవయ్యేళ్ల కుర్రాడిని పిచ్చెత్తిస్తున్నాయి. అనుకోని అదృష్టం తలుపు తట్టినట్టుంది అతడికి.

ఇదే రెస్టారెంట్‌కు రోజూ వచ్చేవాడతడు. ఆమే వచ్చేది. చూపులు కలిసి మాటలు విరిసి విషయం ప్రేమ వరకూ వచ్చినరోజు అది!

ఆమె చేతిని ముద్దాడి భుజంమీద చేయివేసి రెస్టారెంట్ నుంచి బయటపడ్డాడు అతడు.

"మా ఇంటికి వెడదాం పద!"

"మీ హజ్బెండ్ వుంటారేమో...?"

"వాడో బాస్టర్డ్! ఇప్పుడు రాడు. నీకెందుకు భయం? నేనున్నానుగా?" అందామె.

అదే ఇల్లు. అదే బెడ్‌రూం. అవే మాటలు. అవే కవ్వింతలు. అదే వీడియో! అంతా అంతకుముందు జరిగినట్టే! అప్పుడు రవి, ఇప్పుడు కిరణ్.

దటీజ్ ప్రభావతి!

ఈ సారి ఈ కుర్రాడిని ఆమె యాభైవేలకు బ్లాక్‌మెయిల్ చేసింది. ఊళ్లో పలుకుబడి గల పెద్దింటి బిడ్డడు కిరణ్. కుర్రాడికి అంత డబ్బెక్కడి నుంచి వస్తుంది? అయినా దొంగతనం చేసి తెచ్చాడు. ఆమె వ్యామోహంలో వేలకు వేలు! చివరికి భరించలేని భయంతో తాను ఇరుక్కున్నది ఉచ్చులోనని తెలుసుకొని, జరిగింది ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.

000

మహంతి కంగారుకంగారుగా లోపలికొచ్చాడు. "ప్రభా! ఆ సేఠ్ కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇహనో,

## 'ముంతాజ్'గా ఐశ్వర్య

నిజం! గతంలో 'తాజ్‌మహల్' చిత్రంలో ఆ పాత్ర చేసిన అలనాటి తార బీనారాయ్. ఇప్పుడా అదృష్టం ఐశ్వర్యను వరించబోతూంది! భారతదేశంలో తయారవుతున్న తొలి ఐమాక్స్ చిత్రంలో ఐశ్ ముంతాజ్‌గా ప్రేక్షకులకు కనిపించబోతుంది. హాలీవుడ్ నిర్మాత స్కాట్‌స్వాఫోర్డ్‌కు ఎవరో ముంతాజ్‌మహల్ చిత్రాన్ని చూపించారుట. అంటే ముంతాజ్ గెటప్‌లో ఐశ్ ఫోటోనన్నమాట! దాన్ని చూసిన స్కాట్‌గారు అది నిజంగానే ముంతాజ్‌మహల్ అసలు ఫోటో అనుకుని, తరువాత అది కంప్యూటరైజ్డ్ ఐశ్వర్య ఇమేజ్ అని తెలుసుకుని, షాక్ తిని, ఆనందాశ్చర్యాలు ప్రకటించేశాట్ట. ఆ వెనువెంటనే ఐశ్వర్య తప్పకుండా ఆ పాత్ర చేయవలసిందేనని తీర్మానించి, 'తాజ్‌మహల్' పేరుతో జగద్విఖ్యాతమైన ఆ ప్రేమకథను పునర్నిర్మించబోతున్నాడట. ఐశ్వర్య సరసన నటించబోయే షాజహాన్ పాత్రధారి ఏ అదృష్టవంతుడో?



ఎస్.

ఇప్పుడో పోలీసులు మనింటిమీద పడచ్చు. అన్నీ సర్దెయ్! ఉడాయిద్దాం. పోలీసులకు దొరికితే చాప్టర్ క్లోజ్!" అంటూ విలువైన సామగ్రి అంతా చకచకా సర్దేయసాగాడు.

ప్రభావతి ఖంగు తింది ఈ పరిణామానికి! ఊరు దాటుతుండగా పట్టుకున్నారు పోలీసులు.

000

మహంతి అత్యాశకూ, అన్యాయానికీ పుట్టినట్టుండేవాడు. చిన్ననాటి నుంచీ అతడి ధ్యేయం ఒక్కటే! కింగ్ ఆఫ్ ఫార్ట్యూన్స్. అదృష్టాన్ని తయారుచేసుకోవడం. అందుకోసం అతడెంచుకున్న మార్గం పెళ్లి. జీవితంలో విలాసాలపై ఆసక్తీ, శరీరంపై అనాసక్తీ వున్న అందమైన ప్రభావతిని పెళ్లి చేసుకున్నాడు. తొలినాళ్లలో ఆమెతో వ్యభిచారం చేయించాడు. అటుపై అతడు ఖరీదైన క్లబ్బుల్లో సభ్యత్వం పొందాడు. హైఫై సర్కిల్స్‌తో కలిసి తిరిగి వాళ్లకు అవీ, ఇవీ చేసిపెడుతూ వాళ్లలో కలిసిపోయేవాడు. ఉన్నవాళ్లలో కాస్త సౌండ్‌పార్టీని మర్యాదస్తుడిని చూసి పెళ్లాన్ని ఉసిగొలిపేవాడు. ఆపై వీడియో చిత్రీకరణ, బ్లాక్‌మెయిల్. ఇలా



అతడు ఢిల్లీ వచ్చిన ఏడాదిలోనే చాలా అదృష్టాన్ని తయారుచేసుకున్నాడు. దాదాపు కోటిరూపాయల పైచిలుకు దోచుకున్నాడు. అక్కడితో ఆశ చావక ప్రభావతి చెల్లెలితో లఖ్నోలో ఇలాగే సాగే మరో మోసానికి ఒడిగట్టాడు. "చేసింది తప్పు! బయటపడితే వునికికే ముప్పు. ఎందుకొచ్చిన గొడవలెద్దూ?" అని జారిపోయే పెద్దమనుషులనే తన ముడిసరకుగా మార్చుకుని మహంతి చెలరేగిపోయాడు. కిరణ్ ఆత్మహత్యతో కథ అడ్డం తిరిగింది. మొత్తం వ్యవహారం రచ్చకెక్కింది. అతడి దగ్గర దాదాపు ఇరవై క్యాసెట్లు పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

000

"నిజమే! విలువల గురించీ, మోసాల గురించీ, జీవితంలో వుండాల్సిన నిజాయితీల గురించీ మీరు చెబుతారు, అవి కడుపు నించవని తెలిసినా! నాతో గడపాలనుకోవటం వాళ్ల బలహీనత. దాన్ని క్యాష్ చేసుకోవడం నా బలహీనత. నేను తినీ, తినకా, బీదగా, బేలగా వుండదలుచుకోలేదు. అందుకే నేనిలా చేశాను" అంటూ ప్రభావతి నిర్భయంగా, నిస్సిగ్గుగా కోర్టులో చెప్పినప్పుడు కాసేపు నిశ్శబ్దం గడ్డకట్టుకుపోయింది.

000

అదృష్టానికి నిర్వచనమేమిటో ఎవరికీ తెలియదు, దాన్ని అనుభవించేవరకూ! అది ఎప్పటికీ తనకు దక్కదన్న ఫ్రస్ట్రేషన్‌తో తానే ఓ అవకాశాన్ని సృష్టించుకుని ఆచరించినా, మహంతి దంపతులకు అది దక్కలేదు!

అయితే వొక్కటి మాత్రం నిజం! అది కలిసొచ్చినా... అదృష్టం చేసుకున్నా 'ప్రతి గొప్ప అదృష్టం వెనుకా నిశ్చయంగా వొక నేరం వుండే తీరుతుంది!'

## 'మురారి' మహేశ్ కౌబాయ్‌గా...

మొదట్లో 'మురారి' చిత్రం గురించి భిన్నాభిప్రాయాలు వెల్లడించారు జనం. చిత్రం నిడివి ఎక్కువైపోయింది, క్లైమాక్స్ మారివుంటే ఇంకా బాగుండేది-ఇట్లా. కానీ మూడోవారానికి వసూళ్లెంత అనే విషయానికి మళ్లింది దృష్టి. 'మురారి'లో మహేశ్‌బాబు ఎంత అందంగా కనిపించాడో, అంత చక్కగా ఫైట్స్ చేశాడు. కృష్ణవంశీ దర్శకత్వంలో మహేశ్ పాత్ర అందంగా రూపుదిద్దుకుంది. ఇప్పుడు మహేశ్ ఒక కౌబాయ్ చిత్రంలో నటిస్తున్నాడు. సూపర్‌స్టార్ కృష్ణ కౌబాయ్ పాత్రలవల్లే జనానికి దగ్గరై పేరు సంపాదించారు. యువహృదయాలను అలరిస్తున్న అందగాడైన మహేశ్, డాన్సులూ బాగా చేయగలడు. చక్కని నటుడు. తన ఇమేజ్‌ను కాపాడుకోవటం, పెంచుకోవడం అతని చేతిలోనే వున్నాయి. మంచి కథ, దర్శకుడు, సంస్థల మీద కనుక మహేశ్ దృష్టి సారించినట్లయితే ఇక తిరిగిచూసుకునే పనుండదు. ఆల్ ద బెస్ట్ మహీ!

ఎన్.

